క్లుప్తంగా

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


భోజన నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్

మోటకొండూర్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రాత్రి మోటకొండూర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకులాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం స్టడీ అవర్‌లో విద్యార్థులతో మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ చంద్రశేఖర్, టీచర్స్ స్వాతి, ఎం రజిత, నవ్య, పీఈటీ రజిత, కృష్ణవేణి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


మల్లారెడ్డిగూడెంలో పాఠాలు చెబుతున్న డీఈఓ సత్యనారాయణ

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని డీఈఓ సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఆయన సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ, మల్లారెడ్డిగూడెం, షేరిగూడెం, కంకణాలగూడెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించా రు. విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల కు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఆ యన వెంట పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

భోజనంలో నాణ్యత పాటించాలి

తుర్కపల్లి : మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి జిల్లా వెటర్నరీ అధికారి, మండల ప్రత్యేకాధికారి మోతీలాల్ నాయక్ అన్నారు. మంగళవారం దత్తాయిపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ను ఆయన సందర్శించారు. వంట గదిని తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యదర్శి, కారోబార్ పాల్గొన్నారు.

5న బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమావేశం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో ఈనె 5న నిర్వహించే బీఆర్‌ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యామ మల్లేశ్ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గుండాల : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఏఓ శ్రీనివాసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆయనవెంట ఏఈఓలు ఉన్నారు. అనంతరం మండలంలోని సీతారాంపురం గ్రామంలో రైతులకు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలు రాజకీయ అవివేకానికి నిదర్శనం

మోత్కూరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక విషయంలో కేసీఆర్ పాత్ర ఉందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అనడం ఆయన రాజకీయ అవివేకానికి నిదర్శనమని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల వల్లనే రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంపై అప నమ్మకం ఏర్పడిందన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, విష్ణు, సోంమల్లు పాల్గొన్నారు.

లంబాడీ హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం

తుర్కపల్లి : మండల కేంద్రంలో మంగళవారం లంబాడీ హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, విజయ్, హనుమంత్ పాల్గొన్నారు.

ఏళ్లు గడిచినా అసంపూర్తిగానే..

- 2023లో బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు ప్రారంభం
- నిధులు లేక ఆరు నెలలుగా నిలిచిన పనులు

బీబీనగర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించి రెండేళ్లు గడిచినా నేటికీ నిర్మాణ పనులు పూర్తి కావడం లేదు. పాత పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరడంతో రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో 2023లో కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణానికి రూ.1.56లక్షలు మంజూరయ్యాయి. వెంటనే టెండర్లు పూర్తి భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. రెండు పెద్ద హాల్స్, శాంపిల్స్ సేకరణ గది, ల్యాబ్ గది, ఫార్మసిస్టు గది, ఇద్దరు డాక్టర్స్ గదులు, రోగులకు వెయిటింగ్ హాల్, మీటిగ్ హాల్‌ను ఆధునిక వసతులతో నిర్మించారు. 80శాతం పనులు పూర్తికాగా మరో 20శాతం పనులు చేయాల్సి ఉంది. భవనం బయట ఫ్లోరింగ్, ఎలక్ట్రిక్, కంపౌండ్, ప్లంబింగ్ తదితర పనులు చేపట్టాల్సి ఉంది. అయితే చేసిన పనులకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడం.. ఇంకా చేయాల్సిన పనులకు నిధులు సరిపోవడంతో ఆరు నెలలుగా పనులు నిలిచిపోయాయి.


నిర్మాణంలో ఉన్న పీహెచ్‌సీ భవనం

అదనపు నిధులు అవసరం

పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు 80శాతం పూర్తయ్యాయి. విద్యుత్, ప్లంబింగ్ పనులకు నిధులు అవసరం కానున్నాయి. ఆ నిధులు మంజూరైతే మిగిలిన పనులు పూర్తి చేసి భవనాన్ని ప్రారంభిస్తాం.

– పీఆర్ ఏఈ, నర్సింహా రెడ్డి

తప్పని ఇబ్బందులు

భవన నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో కొనసాగిస్తున్నారు. అయితే ఈ భవనంలో సౌకర్యాలు సరిగా లేకపోవడంతో రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పీహెచ్‌సీ నూతన భవనంలో మిగిలిన పనులను పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

పీహెచ్‌సీ భవనం పరిశీలన


పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ శోభారాణి

బీబీనగర్ : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పీహెచ్‌సీ భవనాన్ని మంగళవారం జెడ్పీ సీఈఓ శోభారాణి పరిశీలించారు. భవనంలో అసంపూర్తిగా ఉన్న ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులకు అవసరమయ్యే నిధుల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితులైన బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు భువనగిరిలోని ఇందిరమ్మ కాలనీలో కేటాయించి చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మంగళవారం వారు ఇందిరమ్మ కాలనీకి వెళ్లి ఇళ్ల నిర్మాణాలపై అధికారులతో చర్చించారు. గ్రామస్తుల కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం భువనగిరిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు, ఇతర మౌలిక సదుపాయాల పనులకు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పోత్నాక్ ప్రమోద్ కుమార్, కె.సోమయ్య, గుర్రాల శ్రీనివాస్, తంగెళ్లపల్లి రవి కుమార్, చిక్కుల వెంకటేష్, సలావుద్దీన్, పచ్చర్ల జగన్‌మోహన్, కైరం కొండ వెంకటేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా నూతన కమిటీ ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు కోశాధికారి పాండు తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

భూ భారతి దరఖాస్తులు పరిష్కరించాలి

వలిగొండ : భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ పల్లవి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు


భువనగిరి: వైద్యులను సన్మానిస్తున్న నాయకులు


రామన్నపేట : వైద్యులను సన్మానిస్తున్న డీసీహెచ్‌ఎస్ చిన్నానాయక్

భువనగిరి : పట్టణ కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ పారిజాతను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబేద అలీ షాదిఖానా చైర్మన్ ఎండీ ఎజాజ్ సలావుద్దీన్, గుర్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం టంగుటూరు లో మండల ఆర్‌ఎంపీల సంఘం, మెడికల్ అండ్ హెల్త్ కేర్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, రాజేశ్వర్, ఎలేందర్, కె.భిక్షపతి, సత్యం, శేఖర్, నాగరాజు, రవి, వెంకటేష్, హరీష్, వెంకటేష్, వినోద్, భాను పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భగవంతుడి రూపంలో ఉన్నవారే వైద్యులు అని మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ట్రినిటీ హైస్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ డాక్టర్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే పునర్జన్మనిచ్చేది మాత్రం వైద్యులేనన్నారు. స్థానిక దంత వైద్యుడు కోణపురం రాజుచారి, ట్రినిటీలో చదివి ప్రస్తుతం వైద్య విద్యాభ్యాసం చేస్తున్న ముత్తిరెడ్డి హరిణిలను సత్కరించారు. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.

వైద్యులు సేవాభావంతో పని చేయాలి

రామన్నపేట : వైద్యులు సేవాభావంతో పని చేయాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ చిన్నానాయక్ అన్నార. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం డాక్టర్స్ డే నిర్వహించారు. స్థానిక వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, మాధవాచారి, రాజగోపాల్, దేవేందర్, ఉదయ్‌కుమార్,నర్సింగ్ సూపరిండెంట్ విజయలక్ష్మి, హెడ్‌నర్సు రాణి, శ్రీనివాస్, సతీష్, సాయికుమార్, మహేందర్, శ్రీకాంత్, శ్రీరాములు, ఉదయ్ పాల్గొన్నారు.

‘ఫాల్కే’ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం


చిరందాసు ధనుంజయను సన్మానిస్తున్న విద్యానగర్ కాలనీవాసులు

చౌటుప్పల్ : దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, సినీ నిర్మాత చిరందాసు ధనుంజయను మంగళవారం పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తన జీవిత చరిత్రపై రూపొందించిన సన్మానపత్రాన్ని అందజేశారు. అభివృద్ధి కమిటీ ప్రధానకార్యదర్శి ముత్యాల హన్మంతరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చారి, మాజీ అధ్యక్షుడు డిల్లీ శంకర్‌రెడ్డి, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తాడూరి శిరీషపరమేష్, పోలోజు శ్రీధర్‌బాబు, ప్రతినిధులు వనం రాజు, ముటుకుల్లోజు ప్రభాకర్‌చారి, ముత్యాల సత్తిరెడ్డి, అందోజు నాగభూషణ్‌చారి, దాడి సురేందర్‌రెడ్డి, దాసోజు సంపూర్ణచారి, చిలకల శ్రీనివాస్‌యాదవ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గోశిక స్వామి, సుంచు రాజు, పోలోజు శ్రీనివాస్‌చారి, ఎం.మురళీధర్‌రావు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

వార్డు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

యాదగిరిగుట్ట: వార్డు అధికారులలలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో మంగళవారం వంద రోజుల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా వార్డు అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి వార్డులో వార్డు అధికారులు పర్యటించి, ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. బిల్ కలెక్టర్, వార్డు అధికారులు సమన్వయం చేసుకుంటూ వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆలేరు : మున్సిపాలిటీలో వంద రోజుల యాక్షన్ ప్లాన్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో మున్సిపల్ అధికారులు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించారు. సీజనల్‌వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

మోత్కూరు : మున్సిపాలిటీలో వంద రోజుల యాక్షన్ ప్లాన్ మంగళవారం కొనసాగింది. మున్సిపల్ పరిధిలోని 2వార్డులో మంగళవారం తడి, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి


సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

రామన్నపేట : రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. నియోజకవర్గ సాధనకు మంగళవారం మండల కేంద్రంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. రెబ్బస్ రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్‌కే చాంద్, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, చంద్రశేఖర్, జమీరొద్దీన్, ప్రసాద్, గంగాపురం యాదయ్య, వరికల్ గోపాల్, బొడ్డుపల్లి లింగయ్య, ఎండీ ఫజల్‌బేగ్, రమేష్, మల్లేశం, నరేందర్ ,అశోక్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు మెటీరియల్ ధరలు తగ్గించాలి

ఆలేరురూరల్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మందనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకరించాలి

బొమ్మలరామారం : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని మండల నోడల్ అధికారి జ్యోతికుమార్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో డీపీఓ సునందతో కలిసి క్రషర్ యజమానులు, స్టీల్, సిమెంట్ దుకాణదారులు, ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. క్రషర్ యజమానులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా కంకర, రోబో సాండ్‌లను ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వాగులలో ఇసుక అందుబాటులో ఉచితంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని కంకరమిల్లు యజమాని మాధవరావు బొమ్మలరామారం, మైసిరెడ్డి పల్లి గ్రామాల్లోని 43మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కంకర ఉచితంగా అందజేసేందుకు ముందుకు రావడంతో ఆయనను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎస్‌ఐ బుగ్గ శ్రీశైలం, ఎంపీఓ శ్రీ మాళిని పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సహకరించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మేస్త్రీలు , ట్రాక్టర్ యూనియన్, స్టీలు, సిమెంట్ సప్లయర్స్‌తో రేట్ల నిర్ణయాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేష గిరిరావు, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహా రెడ్డి, ఎంపీఓ ప్రేమలత పాల్గొన్నారు.

తక్కువ ధరకే మెటీరియల్ విక్రయించాలి

ఆత్మకూరు(ఎం) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు తక్కువ ధరకే మెటీరియల్ విక్రయించాలని ఎంపీడీఓ రాములు నాయక్, తహసీల్దార్ వి. లావణ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఐరన్, సిమెంట్ దుకాణదారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మెటీరియల్ ధరలు అధికంగా ఉండడంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయలేక పోతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్‌రెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, బొబ్బల పద్మారెడ్డి, నాగేష్ పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : మందనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

చౌటుప్పల్ రూరల్ : ఇందిరమ్మ ఇళ్లకు మెటీరియల్ తక్కువ ధరకు ఇవ్వాలని ఎంపీడీఓ సందీప్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు సరాఫరా చేసే మెటీరియల్ అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో తహసీల్దార్ వీరాబాయి, ఎంపీఓ అంజిరెడ్డి, ఎస్సై నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మెటీరీయల్ రేట్లు తగ్గించాలని మండల ప్రత్యేకాధికారిణి సబిత అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం పోలీస్, రెవెన్యూ, హౌసింగ్, అధికారులు, మేస్త్రీలు, ఇసుక ట్రాక్టర్లు, సిమెంట్, ఐరన్ షాపుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, సీఐ భాస్కర్, తహసీల్దార్ గణేష్ నాయక్, హౌసింగ్ డీఈ, పంచాయతీ కార్యదర్శులు, ట్రేడర్స్, ట్రాక్టర్ యజమానులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

రాజాపేట : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మేస్త్రీలు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో తాపీ మేస్త్రీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ అనిత, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.


రాజాపేట : సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి శాంతినిర్మల

తుర్కపల్లి : ఇందిరమ్మ ఇళ్లకు కావాల్సిన మెటీరియల్స్‌ను తక్కువ ధరల్లో విక్రయించాలని ప్రత్యేకాధికారి మోతిలాల్, తహసీల్దార్ దేశ్యానాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో స్టీల్, సిమెంట్, ఇటుక, ఇసుక సరఫరా దారులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ స్వర్ణ, ఎస్‌ఐ తక్యుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, మెటీరియల్ సప్లయర్లు పాల్గొన్నారు.

గుండాల : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డి.పద్మావతి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు, తాపి మేస్త్రీలు, ట్రాక్టర్ యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంపీడీఓ డి.దేవేందర్‌రావు, ఎంపీఓ సలీమ్, ఏఓ శ్రీనివాసులు, ఏఎస్‌ఐ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ నాగదివ్య అన్నారు. మంగళవారం మండలంలోని మాటూర్, చాడ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో చాడ ప్రధానోపాధ్యాయులు మొరబాలగంగాధర్ రెడ్డి, కార్యదర్శి సాయి, గణేష్ పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్ష విరమణ

భూదాన్‌పోచంపల్లి : చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు కొంక లక్ష్మీనారాయణ పట్టణ కేంద్రంలోని అచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షను అధికారులు ఇచ్చిన హామీ మేరకు మంగళవారం విరమించారు. దీక్ష శిబిరాన్ని జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ శ్రీనివాస్‌రావు సందర్శించి మాట్లాడారు. 15 రోజుల్లో చేనేత రుణమాఫీ ప్రక్రియ మొదలవుతుందని, చేనేత సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంకం పాండుతో కలిసి లక్ష్మీనారాయణకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు మిర్యాల కృష్ణమూర్తి, చింతకింది రమేశ్, కర్నాటి పురుషోత్తం ,మంగళపల్లి రమేశ్, జోగు శ్రీనివాస్, సామల కైలాసం, ధనుంజయ్య, బిర్రు ఉప్పలయ్య, ఎల్లయ్య, పెద్ది సత్తయ్య, హరిప్రసాద్, మహేందర్, బిట్ల గణేశ్, ఏలే శ్రీనివాస్, బాబు, మిర్యాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న చేనేత, జౌళిశాఖ ఏడీ శ్రీనివాస్‌రావు, నాయకులు

పాల సంఘం చైర్మన్ల ఎన్నిక

భువనగిరి : మండలంలోని పెంచికల్‌పహాడ్ లోని పాల సంఘం ఎన్నికను మంగళవారం నిర్వహించారు. చైర్మన్‌గా సిలివేరు భిక్షపతిని, డైరెక్టర్లుగా చిన్నం ముత్యాలు, చింతల సత్యనారాయణ, బాల్ద శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, జంగయ్య, సిద్దులు, ఎల్లయ్య, మహేష్, ప్రభాకర్, పాండు, రమేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామ పాల సంఘం ఎన్నికను మంగళవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా కొండం కృష్ణమూర్తి, డైరెక్టర్లుగా నోముల మల్లేష్, జువ్వగాని చంద్రయ్య, సిరికొండ గోపాల్, సిరికొండ శంకరయ్య, సుక్క యాదయ్య, నోముల రాజమల్లు, దేశబోయిన రాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆయిల్‌పామ్ సాగులో మెళకువలు పాటించాలి

ఆత్మకూరు(ఎం) : ఆయిల్‌పామ్ సాగులో మెళకువలు పాటించాలని ఉద్యానవన శాఖ క్లస్టర్ అధికారి కె. స్రవంతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఆయిల్‌పామ్ సాగుపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆయిల్‌పామ్ పంటను ప్రస్తుతం వాణిజ్య పంటగా సాగు చేస్తున్నారన్నారు. పంట సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతరపంటలుగా పెసర, పత్తి, మిర్చి, బొప్పాయి, వేరుశెనగ పంటలు సాగు చేసుకుని ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మనీషా, శ్రీకర్, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ శివరాంప్రసాద్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నోట్స్ బుక్స్ పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం జూపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థం నోటు బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు, జూపల్లి నరేష్, సురేష్, సూర్య, శేఖర్‌రెడ్డి, సాగర్ల పరమేష్, గజం మురళి, యల్లేష్, సురేందర్, కిష్టయ్య, అనుమల వెంకటరెడ్డి, కనకయ్య,రాములు,బాలనరసింహ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శాలివాహన సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎలగందుల శ్రీనువాస్, ఉపాధ్యక్షుడిగా ఎలగందుల నగేష్, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా ఎలగందుల స్వామి, సలహా కార్యదర్శిగా ఎలగందుల సతీష్ ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ మీడియా మండల కన్వీనర్‌గా రవి

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ మీడియా మండల కన్వీనర్‌గా వావిళ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల రవిని నియమిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్‌నాయక్ మంగళవారం ఉత్వరులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ జయంతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద మంగళవారం కేంద్ర మాజీ మంత్రి శరద్‌యాదవ్ జయంతిని నిర్వహించారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు శివార్ల శ్రీనివాస్, నిలిగొండ మత్స్యగిరి, లాతినేని సోమేశ్వర్, పానుగంటి సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఆలేరు: ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈఓ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సాయిగణేష్, సాయితేజ, కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

తుర్కపల్లి: మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ అధికారులు వంశీ, నగేష్, సాయికుమార్, వీసం రాజయ్య, ఎరుకుల వెంకటేష్ గౌడ్, గిద్దె సుదాకర్, మల్లేష్, రాజయ్య, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

వలిగొండ : మండలంలోని లోతుకుంటలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. మంగళవారం తహసీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు.

కంది విత్తనాలు పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు పీఆర్‌జీ 176, ఎల్ఆర్‌జీ 52 రకం కంది విత్తనాలను మంగళవారం ఏడీఏ శాంతి నిర్మల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ సుధారాణి, ఏఈవోలు ప్రణయ్, విరణ్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.